క్లుప్తంగా

విద్యార్థినికి సన్మానం



అమూల్య, ఆమె తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మర్పల్లి: ఇటీవల పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన మోడల్ స్కూల్‌కు చెందిన జీవాని అమూల్యని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమీల సోమవారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం, జ్యోతి దంపతుల కూతురైన అమూల్య మర్పల్లి ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివి, పదిలో మండల టాపర్‌గా నిలిచింది. దీంతో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని ఇంటికి వెళ్లి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, రాణి, రవి, సునీల్, నవీన్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ



రైతులకు విత్తనాల కిట్లు అందజేస్తున్న ఏఓ, నాయకులు

ధారూరు: మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం వ్యవసాయ అధికారి సూర్యప్రకాశ్ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఇందులో వరికి సంబంధించి వ్యవసాయ యూనివర్సిటీ సూచించిన ఆర్ఎన్ఆర్–ఐఎస్ఓ 48 తెలంగాణ సోన, కందిలో ఆశ రకం, జొన్నలో పలెంజొన్న పీవైపీఎస్–2 విత్తనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా అన్నదాతలు గుర్తింపు పొందిన లేదా అధికారులు సూచించిన విత్తనాలను ఉపయోగించాలని ఏఓ చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ అశోక్‌ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్‌సింగ్, ఏఈఓలు సంతోష్, సంజు రాథోడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సత్కారం



తహసీల్దార్ ప్రభులును సన్మానిస్తున్న నాయకులు

కుల్కచర్ల: ప్రజల కోసం విధులు నిర్వహించే అధికారులను ఎప్పటికీ మరిచిపోరని పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ అన్నారు. చౌడాపూర్ మండల తహసీల్దార్ ప్రభులు బదిలీపై సంగారెడ్డి జిల్లాకు వెళ్లడంతో సోమవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. నూతనంగా తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వాహిదా ఖాతుంకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సలీం, గోపాల్, వెంకటయ్య, మాసయ్య, యాదయ్య పాల్గొన్నారు.

కుల్కచర్లలో బడి బాట



విద్యార్థికి పుస్తకం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల: ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందని కుల్కచర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ బడిలో చదువుతో పాటుగా ఆహ్లాదం, సంక్షేమం ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలలో బట్టీ విధానం ఉంటుందని, ప్రభుత్వ ప్రశాంత వాతావరణంలో బోధన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, రమేశ్, శైలజ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. సోమవారం మండలం చెరువుముందలి తండాలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనులకు ఒక గూడును అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్ నాయక్, వెంకటయ్య, ఆనందం, భరత్‌కుమార్‌రెడ్డి, రవి, శ్రీను పాల్గొన్నారు.



పరిగి: క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పరిగి: జెండా ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



ధారూరు: మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణతల్లి చిత్రపటానికి పూజ చేస్తున్న ఎంపీడీఓ

వాడవాడలా ఆవిర్భావ సంబురం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని వాడవాడలా వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సోమవారం ఉదయమే జాతీయ జెండాలను ఆవిష్కరించి జై తెలంగాణ నినాదాలతో మార్మోగించారు. అమరుల త్యాగాల పునాదుల మీద ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని ఆయా వక్తలు పేర్కొన్నారు. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో అధికార, పతిపక్ష పార్టీలు, ప్రజలు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్



అనంతగిరి: కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి



కొడంగల్ : తహసీల్దార్ కార్యాలయంలో..



తాండూరు టౌన్: కార్యాలయం వద్ద జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే బీఎమ్మార్



తాండూరు టౌన్: జయశంకర్ సార్ విగ్రహం వద్ద టీవీవీ, టీజీఎస్ ఆధ్వర్యంలో వేడుకలు



తాండూరు రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కొడంగల్ : సీఎం రేవంత్ నివాసంలో జెండావిష్కరణలో తిరుపతిరెడ్డి



అనంతగిరి: ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి



యాలాల పంచాయతీ కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేస్తున్న ప్రత్యేకాధికారి



అనంతగిరి: జెండా ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్



దౌల్తాబాద్: గుముడాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద..



పూడూరు: ఎన్కేపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



కుల్కచర్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



బంట్వారంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



బంట్వారం: కోట్‌పల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో



మోమిన్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ప్రత్యేకాధికారి



ధారూరు: పీహెచ్‌సీలో..



మర్పల్లి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో..



మర్పల్లి వ్యవసాయ మార్కెట్‌లో...



దుద్యాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి



హకీంపేట్‌లో శంకుస్థాపన చేస్తున్న నాయకులు

దుద్యాల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పోలేపల్లి, హకీంపేట్, హంసంపల్లి గ్రామాల్లో రూ.6.27 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పోలేపల్లి నుంచి పల్లెగడ్డ మీదుగా సర్జఖాన్‌పేట్ వరకు రూ.1.56 కోట్లతో రోడ్డు, పోలేపల్లిలో రూ.1.25 కోట్లతో పాఠశాల భవన నిర్మాణం, రూ.30 లక్షలతో గ్రామ మహిళ సమాఖ్య భవనం, హకీంపేట్‌లో రూ.2.40 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం, హంసంపల్లిలో రూ.76 లక్షలతో పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రస్తుతం ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, హకీంపేట్ వైద్యురాలు వందన, ఈఓ రాజేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్‌రెడ్డి, నాయకులు శేఖర్, వేణుగోపాల్, వెంకటయ్య, పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, సీసీ వెంకటయ్య, సీతారాంనాయక్, పులిందర్‌రెడ్డి, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు సరికాదు

దోమ: రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగానే జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నాగిరెడ్డిపై అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి వారు పత్రిక సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై రాజకీయ కక్ష్య సాధింపు కేసుల్లో విజయం సాధించిందన్నారు. దిర్సంపల్లిలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నాగిరెడ్డి కొంత కాలంగా అనుమతులతో క్వారీ నిర్వహిస్తున్నారని, అలాంటి వ్యక్తిపై ఇప్పుడు అక్రమంగా మైనింగ్ తవ్వుతున్నారని చెప్పడం అధికారుల పని తీరుకు నిదర్శనమన్నారు. కేసులతో భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ



ధారూరు: హెచ్‌ఎంలకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్న అధికారులు

ధారూరు: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ బడుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అధికారులు సోమవారం పంపిణీ చేశారు. ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ సాజిదాబేగం, ఎంపీడీఓ నర్సింహులుతో కలిసి ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. మండలంలోని 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 17 వేల పాఠ్యపుస్తకాలు అవసరం కాగా 15,890 పాఠ్యపుస్తకాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మండలంలో 39 ప్రాథమిక, 7 ప్రాథమికోన్నత, 9 ఉన్నత పాఠశాలలున్నాయి. మిగిలిన పుస్తకాలు సైతం రానున్నాయని ఎంఈఓ తెలిపారు.



యాలాల: యూనిఫాంలను పంపిణీ చేస్తున్న అధికారులు

యాలాలలో యూనిఫాంలు..

యాలాల: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఎంపీడీఓ పుష్పలీల, ఎంఈఓ రమేష్, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, ఐకేపీ ఏపీఎం ప్రమీళ సమక్షంలో హెచ్‌ఎంలకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాలల ప్రారంభ సమయానికి అనుగుణంగా ఒక జత యూనిఫాంలు పంపిణీ చేశామన్నారు. వీటితో పాటు ఈనెల మొదటి వారంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంఈఓ తెలిపారు.

ఉద్యమకారుల కృషి మరువలేనిది



నినాదాలు చేస్తున్న ఉద్యమకారులు, నేతలు

కొడంగల్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో పలువురు ఉద్యమకారులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మధుయాదవ్, రమేష్‌బాబు, శ్రీనివాస్, మధు, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, దయాకర్‌రెడ్డి, సముద్రమ్మ, నవాజొద్దీన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గోవులను తరలిస్తే చర్యలు



గౌతపూర్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తున్న ఎస్ఐ విఠల్‌రెడ్డి

తాండూరు రూరల్: గోవులను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం గౌతపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ నేపథ్యంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఆవులు, లేగదూడలను అక్రమంగా తరలించొద్దని సూచించారు. ఇటీవల ఏడు ఆవులను పట్టుకొని తాండూరు గోశాలకు తరలించామని చెప్పారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

బంట్వారం: అపరిష్కృతంగా పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించనున్నారు. ఈ మేరకు బంట్వారం తహసీల్దార్ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సులు జరుగుతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులు కోట్‌పల్లి మండలంలో 3వ తేదీ నుంచి 23 వరకు నిర్వహిస్తారని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. 18 రెవెన్యూ గ్రామాల్లో 20 రోజులు పాటు సదస్సు ఉంటాయన్నారు.

షెడ్యూల్ ప్రకారం సమావేశాలు

తాండూరురూరల్/యాలాల: భూ భారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు యాలాల తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. సదస్సుల నిర్వహణకుగాను తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, జూనియర్ అసిస్టెంట్లతో టీంలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాండూరు తహసీల్దార్ తారాసింగ్ షెడ్యూల్ ప్రకారం సమావేశాలు ఉంటాయని చెప్పారు.

పూడూరులో..

పూడూరు: భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పూడూరు తహసీల్దార్ భరత్‌గౌడ్ ఓ ప్రకటనలో సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ వేదికలు దోహదపడతాయని చెప్పారు.

రెండు బృందాలుగా అధికారులు

దౌల్తాబాద్: మండలంలోని పలు గ్రామాల్లో భూభారతి గ్రామసభలు మంగళవారం నుంచి 18 వరకు నిర్వహించనున్నట్లు తహసీల్దారు గాయత్రి తెలిపారు. గ్రామ సభల్లో మిస్సింగ్ సర్వేనంబరు, పెండింగ్ మ్యూటేషన్, రికార్డుల్లో తప్పులు సవరించడం, అర్హత పత్రాలు ఉండి రికార్డులలో నమోదు కాకపోవడం వంటి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకోనున్నట్లు చెప్పారు. అధికారులు రెండు టీంలుగా గ్రామాలకు వచ్చి సభలు నిర్వహిస్తారన్నారు.

రైతుల మేలు కోసం

మోమిన్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం భూ భారతిని తీసుకువచ్చిందని తహసీల్దార్ రవీందర్ పేర్కొన్నారు. గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వీటిని రైతుల ఉపయోగించుకోవాలని సూచించారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: మండల వ్యాప్తంగా మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఈ వేదికలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల్లో సదస్సులు ఉంటాయని చెప్పారు.

గ్రామాల వారీగా..

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని మంగళవారం నుంచి ఈనెల 20 వరకు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.